# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 09 జులై , 2025 | పేజీలు :08


## ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ జన్నారం :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్దకు వెళ్లి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సిసి రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీటి కోసం బోర్లు వేయించడం ద్వారా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు అందిస్తున్నామని, ఇంకా ఇండ్లు రాని పేదలకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నామని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అగ్రహారం అంజన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు



**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**అగ్రహారం అంజన్న ఆలయంలో రూ. 34.5 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**
**రూ.150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి**
**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజా పక్షం/వేములవాడ:** వేములవాడ మండలం అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ రాజ రాజేశ్వర స్వామి, దేవస్థానం అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మార్బుల్ ఫ్లోరింగ్ పనులకు 34.50 లక్షల సాండ్ ఫండ్ మంజూరు చేసి మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతరమంత్రుల సహకారంతో రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, దాదాపు 150 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఈ నెల మూడో వారంలో 76 కోట్ల పనులకు టెండర్ కానున్నట్లు వివరించారు. అలాగే రోడ్డు విస్తరణ పనులు కూడా ఇటీవలే మొదలయ్యాయని తెలిపారు.వీ.టీ.డీ.ఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమగ్ర ప్రణాళిక తో పనులు వేగవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రానురాను పెరుగుతోందని దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు.భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఆలయాన్ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. భక్తుల రద్దీతో వేములవాడలో చిరు వ్యాపారులు, వ్యాపారులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అగ్రహారం అంజన్న ఆలయంలో ఇటీవల ప్రాకారం, ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశామని గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతోనే అంజన్న ఆలయ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అభినందించారు. అంజన్న ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో అన్ని వర్గాల పేదల శుభ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆర్థికంగా కూడా వారికి ఇబ్బంది కలగదని తెలిపారు.నియోజకవర్గం జిల్లాలోని ప్రతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ కట్టేందుకు ఆలోచిస్తున్నామని తెలిపారు.ఎస్.డీ.ఎఫ్ నిధుల నుంచి ఒక్కో ఫంక్షన్ హాల్ కు పది లక్షలు కేటాయిస్తామని మిగతా నిధులతో కలిపి వాటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. దేశ ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. వేములవాడలో ఇటీవల వేద విద్యార్థులకు నాలుగు రోజుల పాటు నాలుగు వేదాంశాల్లో పరీక్షలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పరీక్షలకు దేశంలోని ఆయా ప్రాంతాల నుంచి 160 మంది వేద విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. గతంలో ఈ పరీక్షలు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగాయని చెప్పారు. రాజన్న ఆలయ ఖ్యాతి దేశమంతా విస్తరిస్తోందని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం, అగ్రహారం అంజన్న ఆలయం అభివృద్ధికి అంతా కలిసి ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనల మేరకు అగ్రహారంలోని అంజన్న ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మార్బుల్ ఫ్లోరింగ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయంలో సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్. అధికారులు సుదర్శన్ రెడ్డి, ఆలయ అనువంశిక అధ్యక్షులు గౌరీశెట్టి మహేందర్, ఆలయ అధికారులు నాగారపు శ్రీనివాస్, పురోహితులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్‌ను గాయపరిచిన వారిని
# కఠినంగా శిక్షించాలి...
### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పడారి రాములు



**ప్రజాపక్షం/వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట:** అంగన్వాడీ టీచర్ మారోజు స్వరూపను బైక్ పై లిఫ్ట్ ఇచ్చి దురుద్దేశంతో అడవిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేసి, ప్రమాదానికి కారణమైన యువకున్ని కఠినంగా శిక్షించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడారి రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర్నపల్లి మండలం లొద్ది తండాలో అంగాన్వాడీ టీచర్‌గా గత 26 ఏళ్లుగా పనిచేస్తూ, మద్దిమల్ల గ్రామంలో నివాసముంటున్న ఆమె సోమవారం విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో అదె గ్రామానికి చెందిన ఒక యువకుడు బైక్ పై లిఫ్ట్ ఇచ్చి వెళ్లే మార్గంలో దురుద్దేశ్యంతో దారి మళ్లించడానికి ప్రయత్నం చేయగా ఆమో బైక్ పైనుండి క్రింద పడి తలకు తీవ్ర గాయం అయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. ఎల్లారెడ్డిపేటలోని ఒ ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆమెను మంగళవారం రోజున పరామర్శించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యచారాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే విచారణ జరిపించి నిందుతులను కఠనంగా శిక్షించాలని జిల్లా మహిళా సంఘం నాయకులు కెవి అనసూర్య, అంగన్వాడీ టిచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత, తుంగతుర్తి పద్మ , అంజలి మరియు అంగన్వాడీ టీచర్స్ డిమాండ్ చేశారు.

## స్థల సేకరణలో జాప్యాన్ని నివారించాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజోపయోగ పనుల కోసం అవసరమైన స్థల సేకరణలో జాప్యానికి తావు లేకుండా ఆయా శాఖల అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం స్థల సేకరణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత వారం నిర్వహించిన సమీక్ష సందర్భంగా తీసుకున్న నిర్ణయాల అమలు, సాధించిన ప్రగతిని సమీక్షించారు. రోడ్ల నిర్మాణాలు విస్తరణతో పాటు నూతన విద్యా సంస్థలు, వసతిగృహాలు, వైద్యశాలలు, మహిళా శక్తి భవనాలు వంటి వాటికి స్వంత భవనాల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను సకాలంలో అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని, ఇతర శాఖలతో సంప్రదింపులు జరుపుతూ త్వరితగతిన స్థల సేకరణ ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. ఎంపిక చేసే స్థలాలు ఆయా అవసరాలకు అనువైనవిగా ప్రజలకు ఉపయుక్తంగా నిలిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. స్థల సేకరణలో పరిహారం ఖరారైన వాటికి సంబంధించి చెల్లింపులు కూడా వెంటనే జరిగేలా చొరవ చూపాలన్నారు. సమావేశంలో బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, ట్రేనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, మెప్మా పీడీ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు భాస్కర్, రైల్వే, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల ఆద్యుడు, రైతు బాంధవుడు వైఎస్ఆర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పిసిసి ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముల్కల ప్రవీణ్ వెన్న రాజమల్లయ్య, గడ్డం విలాస్‌రెడ్డి, పడిశెట్టి భూమయ్య, దిండిగాల విద్యాసాగర్, మాదాసు శ్రీనివాస్, నాగుల సతీష్, అక్బర్, కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావణ్ నాయక్, చర్ల పద్మ, రాంరెడ్డి, అహమ్మద్ అలీ, జమాలుద్దీన్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, దిండిగాల మధు, షబానా మహమ్మద్, కల్వల రామ్ చందర్, సలీముద్దీన్, అమీర్, వంగల విద్యాసాగర్, నెల్లి నరేష్, పర్వతం మల్లేశం, మూల కృష్ణారెడ్డి, గడప శ్రీనివాస్, జొన్నల రమేష్,తోట అంజయ్య, బషీరుద్దీన్, అబ్దుల్ భారీ, మామిడి సత్యనారాయణ రెడ్డి, కూన దామోదర్, మూల జయపాల్, వీర దేవేందర్, మెతుకు కాంతయ్య, కట్ల సతీష్, బత్తిని చంద్రయ్య, నూనె గోపాల్ రెడ్డి, తీట్ల ఈశ్వరి, జ్యోతి రెడ్డి తదితరులున్నారు.

**జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లోమాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో



కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలాల నుండి వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు వైఎస్ రాజశేఖర్ అభినులు తరలివచ్చారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. జీవన్‌రెడ్డి నాయకుల కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డికి జగిత్యాలలో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. దేశంలోనే అత్యంత వరి ధాన్యం ఉత్పత్తి చేయడానికి కారణం ఉచిత విద్యుత్ ఇవ్వడమేనన్నారు. ధాన్యం మద్దతు ధర ఇస్తు, తాప్ప తాలు లేకుండా హామీ ఛార్జీలు లేకుండా ధాన్యం కొనుగోలు చేశారని, రైతులను రుణ విముక్తులను చేసేందుకు లక్ష రుణమాఫీ చేస్తే, సకాలంలో అప్పు చెల్లించి రైతులకు ప్రోత్సాహకంగా రూ.5000 చెల్లించారని జాతీయ స్థాయిలో గ్యాస్ ధరలు పెరిగినప్పుడు ఆడబిడ్డలపై భారం పడకుండా పెరిగిన రాష్ట్రం భరించినట్లు తెలిపారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లకుండా ఫీజు రియంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు విధానపరమైననిర్ణయం తీసుకున్నారన్నారు. బండ శంకర్, కొత్త మోహన్, గాజంగి నందయ్య, మన్సూర్ , తాటిపర్తి విజయలక్ష్మీదేవేంధర్‌రెడ్డి, కౌన్సిర్లు అనిత, అనుమల్ల జయశ్రీ, దుర్గయ్య, గాజుల రాజేంధర్, రమేష్‌రావు, మసర్తి రమేష్, ధర రమేష్‌బాబు, గోపి రాజిరెడ్డి, సుభాష్, నవీన్ రావు, పుల్లూరి సత్యనారాయణ, మహిపాల్, కొండ్ర రాంచందర్, గండా మధు, గుంటీ జగదీశ్వర్, శ్రీరాముల రెపల్లి హరి, పులి రాము, నక్క జీవన్, లక్ష్మీనారాయణ,గంగాధర్, జితేంధర్, ప్రదీప్, నరేష్, గిరిధర్ గౌతమ్ చెట్టే , గంగాధర్, మైపాల్, రఘువీర్‌గౌడ్, రాజేష్, అభి, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు

**చొప్పదండిః** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సంధర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి




ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ రాష్ట్రాభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. పేదలకు ఉచితంగా వైద్యం అందాలని ఆరోగ్యశ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలు, విధ్యార్థులు ఫీజు రీయంబర్స్‌మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు గుర్రం రమేష్, కడారి శంకర్, తోడేటి డేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇర్ల స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, ఎమండ్ల రాజమల్లు, హన్మంతు రెడ్డి, పాలూరి ప్రసాద్, జహంగీర్, కోలపురి శ్రీకాంత్, పెద్ది శ్రీనివాస్, చిల్ల శంకర్, కల్లెపల్లి ప్రేంకుమార్, బండారి రాజేష్, సోమిడి శ్రీనివాస్, దొంత శ్రీధర్, నాయకులు, కార్యకర్తలున్నారు.

**ఇల్లందకుంటః** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సంధర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ




సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు, కనుమల్ల సంపత్, కనుమల్ల రామకృష్ణ, బుర్ర రమేష్, గంగారం మహేష్, మారెపల్లి ప్రశాంత్, పెద్ది శివకుమార్, ధర్మకర్తలు గుడిశాల పరమేశ్వర్, కోరుమిండ్ల చిరంజీవి, మూడెత్తుల మల్లేష్, బొమ్మ శ్రీనివాస్, ఎడ్ల కృష్ణ రెడ్డి, కార్మికుల రాజేందర్, గ్రామశాఖ అద్యక్షుడు మీస రాజయ్య ఉన్నారు.




**గొల్లపల్లి :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్ 76 వ జయంతిని పురస్కరించుకొని,జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివాంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజా సంక్షేమమే నిదానంగా ప్రభుత్వం నడవాలని ఎన్నో పథకాలు, ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజ్ రియింబర్స్ మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, పావలా వడ్డీకే రుణాలు, వడ్డీ లేని రుణాలు, జలయజ్ఞంతో, సహా ఎన్నో గొప్ప పథకాలను తీసుకువచ్చి పథకాల అమల్లో దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు.తన పాదయాత్రతో 2004, 2009, వరుసగా రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన గొప్ప నేత దిగంగత వైయస్ఆర్ అని కొనియాడారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి గారు మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ ,సరసాని తిరుపతి రెడ్డి , ఇర్నల రాజేశ్వర్ రావు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ ,నాయకులు రాపల్లి గంగన్న, కొండ్ర గంగారెడ్డి, జేరిపోతుల కొమురయ్య ,చెవులమద్ది గంగాధర్, కసారపు ప్రవీణ్ గౌడ్, కంది వెంకటేష్ ,జేరిపోతుల రాజేష్ ,ఎండి మజ్జు, ఓర్సు విజయ్ , చెవుల మద్ది గంగమల్లు, రామన్న, కొమురయ్య, సట్టా ఎల్లయ్యా ,నేరెళ్ళ దేవేందర్ గౌడ్, గడప రవి ,నేరెళ్ళ మహేష్, రవి ,కట్ట లక్మన్, నక్క రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

**ధర్మపురి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని పీసీసీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని నందిచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజ



శేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షులు దినేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు.108 అంబులెన్స్ సేవలతో మొదలుకొని రాజీవ్ ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్మెంట్, పావలవడ్డీ రుణం పేదల పాలిట వరంలా చరిత్ర పుటల్లో నిలిచాయన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలు వేముల రాజేష్,చీపిరిశెట్టి రాజేష్,చిలుముల లక్ష్మ ణ్,ఆలయ చైర్మన్ జక్కు రవీందర్,జె.సుముఖ్,స్తంభంకాడి గణేష్, సాయికిరణ్, పోచయ్య,మైనారిటీ నాయకులు షబ్బీర్,సంగి ఆనంద్,సీపతి సత్యం,సాగర్,శ్రావణ్ పాల్గొన్నారు.

**వేములవాడ:** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన విప్, మాట్లాడుతూ వైఎస్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. ఆయన పేదల పాలిట దేవుడిలా నిలిచారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ప్రజాప్రయోజన కార్యక్రమాలు అమలు చేశారు, అని పేర్కొన్నారు. వైఎస్ రాజకీయ సిద్ధాంతాలకు తాను నిబద్ధుడనని, ఆయన తనను ప్రియ శిష్యుడిగా భావించేవారన్నారు. 2005లో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ శంకుస్థాపన, చందుర్తి చెరువు, ఫాజుల్ నగర్, రుద్రంగి రిజర్వాయర్ల పనులు, వేములవాడలో 9 కోట్లతో నీటి ప్రాజెక్ట్ వంటి అనేక అభివృద్ధి పనులు ఆయన నేతృత్వంలో జరిగాయని గుర్తు చేశారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే వైఎస్ ఆశయం. ఈ లక్ష్యాన్ని



చేరుకోవడమే మన బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్ ప్రారంభించిన పథకాలు – ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఉచిత విద్యుత్, రైతు కొనుగోలు కేంద్రాలు – ప్రజల జీవన ప్రమాణాలను మేల్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి , మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి రాజు, సంఘ స్వామి యాదవ్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముగ్గురిపై వేర్వేరు కేసులు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** భూతగదా గొడవలతో ఒకరు, మట్టిని తరలిస్తున్న వ్యక్తి దగ్గర డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరితో వేర్వేరు ఘటనలో కేసులు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి విలేకరుల ప్రకటనలో తెలిపారు. చట్టవిరుద్దంగా ఎవరైన ప్రవర్తిస్తే ఎంతటి వారినైన విడిచిపెట్టేది లేదని ఎస్సై రాహుల్‌రెడ్డి హెచ్చరించారు.

## శీత్లా భవాని గిరిజనుల ఆరాధ్య దైవం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని గిరిజనుల తండాలలో శీత్లాభవాని వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు.సోమవారం శీత్లాభవానికి ప్రత్యేక పూజలు అమ్మవారికి సమర్పించారు.పాడిపంటలు,పిల్లపాపలు చల్లంగా ఉండాలని అమ్మవారిని నైవేద్యాలు ఇచ్చి మొక్కులు కోరుకున్నారు.గిరిజనుల నృత్యాలు అందరిని ఆకర్షించాయి.ఆశాడం చివరి నుండి శ్రావణం ముగిసేవరకు తండాలలో ఉత్సవాలను నిర్వహిస్తామని తిమ్మాపూర్ తండాకు చెందిన భూక్యగణేష్,మండల కేంద్రానికి చెందిన కిరణ్‌నాయక్ మీడియాతో అన్నారు. గుండారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి హాజరుకాగా సూర్యనాయక్,రాజునాయక్,రవినాయక్.హరిసింగ్‌నాయక్,పెద్ద ఎత్తున గిరిజన సోదరులు తమతో ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య

### జిల్లా విద్యాధికారి వై శ్రీనివాస్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** విద్యార్థులకు ప్రభుత్వకళాశాలలో మెరుగైన విద్య అందుతుందని రాజన్నసిరిసిల్లా జిల్లా విద్యాధికారి వై శ్రీనివాస్ అన్నారు. ఆయన మీడియాతో అన్నారు. అన్ని రకముల కోర్సులను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఎంసెట్, జేఈఈ, పోటీ పరిక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. నిర్వాహాకులు వాసరవేని పర్శరాములు, క్యాతం సత్యనారయణ, చంద్రమౌళి, భూమక్క, నీరటి విష్ణుప్రసాద్, గంగాధర్, కవిత, శ్రీనివాస్ భోదన సిబ్బంది వెంట ఉన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని కందునూరిపల్లి, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి, చిన్నకల్వల గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్లు, డ్రైనేజీలు, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, బోర్ వెల్ ప్రారంభోత్సవాలు నిర్మాణాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపూర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అందులో భాగంగా నేడు కందునూరి పల్లి గ్రామంలో 56 లక్షల రూపాయల సిసి రోడ్లు డ్రైనేజీలు నారాయణపూర్ గ్రామంలో 37 లక్షల 50 వేల సిసి రోడ్ డ్రైనేజీలు 25 ఇందిరమ్మ గృహాల మంజూరు కొదురుపాక గ్రామంలో 26 లక్షల రూపాయలతో హెల్త్ సెంటర్ దేవునిపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్ బోర్ వెల్ నిర్మాణాలు చేపట్టామని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు. సింగిల్ విండో చైర్మన్ కే డి సి సి జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, పురం ప్రేమ్ చంద్రావు, కల్లేపల్లి జానీ, అమీరిశెట్టి రాజలింగం, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మాజీ ఎంపిటిసి సభ్యురాలు పన్నాల హనుమక్క, మాజీ సర్పంచ్ పన్నాల స్వరూప తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులుచిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్, కొండలరావు, మాధవరావు, రఘుపతిరావు, దేవేందర్ రావు, కల్లేపల్లి శంకర్, కల్లేపల్లి దేవేందర్, లవయ్య, రాజమల్లు, కార్యదర్శి మంగ, తదితరులున్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటా

## రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల నియోజకవర్గనికి చెందిన టీవీ9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందిగా విషయం తెలుసుకున్న విప్ మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని, విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా 20 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పిల్లల పై చదువులకు అండగా ఉంటానని తెలిపారు. వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రసాద్ తల్లిదండ్రుల ఆరోగ్య చికిత్సకు ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప రెడ్డి, డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్, ప్రింట్ & ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న పేద జర్నలిస్టుకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేములవాడ ప్రెస్‌క్లబ్‌ఆధ్వర్యంలో సంతాపసభ నిర్వహించారు. ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం లాయక్ పాషా, మహమ్మద్ రఫీ లు మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా ఎన్నుకొని జీవనాన్ని కొనసాగిస్తున్న ప్రసాద్ అకాల మరణం జర్నలిస్టులోకానికి తీరని లోటన్నారు. మృతుడు ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం, టీవీ9 యాజమాన్యం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. నిలువ నీడలేని ప్రసాద్ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ద్వారా తక్షణమే లక్ష రూపాయల సహాయం, మృతుడి భార్యకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. మృతుడి కుటుంబానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అల్లం నారాయణ, మారుతిసాగర్ ఆధ్వర్యంలో అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు రేగుల రాము, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు లతోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకారం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని కందును రిపల్లి గ్రామపంచాయతీ హనుమండ్లపల్లిలో స్వయంభు వెలిసిన శ్రీ పులిగుండ్ల హనుమాన్ దేవాలయ అభివృద్ధికి అన్ని విధాల పూర్తి సహకారం అందజేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.మంగళవారం స్థానిక నాయకులు పన్నాల రాములు గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పురోహితులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ త్వరలోనే హనుమాన్లపల్లి నుండి ఆలయం వరకు రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు,మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పన్నాల రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, టౌన్ ప్రెసిడెంట్ అబ్బాయి గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పన్నాల స్వరూప తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు, ప్రేమ్చందర్రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు చొప్పరి శ్రీనివాస్, చొప్పరి నరసయ్య, అంజయ్య, చొప్పరి రవి, యాదగిరి అంజయ్య, కనుకయ్య, రాజు, బిక్షపతి లతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధిపై సమీక్ష

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో చేయాల్సిన పలు అభివృద్ధి పనులపై మంగళవారం చర్చించారు. కమిటీ చైర్మన్ ఇంగిలె రామారావు మాట్లాడుతూ ఆలయంలోభక్తుల సౌకర్యార్థం మినరల్ వాటర్ సప్లై, టూరిజం గదుల మరమ్మత్తు, రూర్బన్ పథకం ద్వారా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గదుల ప్రారంభం, ఆలయం లోపల అసంపూర్తిగా ఉన్న సైడ్ డ్రైన్ నిర్మాణంపై లేఖలు పంపాల్సిందిగా సూచించారు. కమిటీ సభ్యులు రవికిరణ్, పరమేశ్వర్, శ్రీనివాస్, కిషన్ రెడ్డి, రాజేందర్, చిరంజీవి, మల్లేష్, రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణ రెడ్డి, మధుకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నాగరాజు, దేవస్థాన అర్చకులు, సిబ్బందిశేషంవంశీధరాచార్యులు,మడికొండ నవీన్ శర్మ, మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, ప్రవీణ్, రమేష్, రాజు ఉన్నారు.

# కొత్తపల్లిలో భాగ్యనగర్, ప్యాసింజర్ రైళ్లు ఆపాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కొత్తపల్లి గ్రామంలో గత కరోనా కాలం నుండి గ్రామంలోని రైల్వే స్టేషన్లో ఏలాంటి ట్రైన్లు ఆపడం లేదని ఎస్సి కాలనీ, తెనుగుపల్లి విద్యార్థులు రైల్వే జిఎంకు వినతిపత్రం అందజేశారు. భాగ్యనగర్‌తో పాటు పలు ప్యాసింజర్ రైళ్లు నీలపాలని కోరారు. అదేవిదంగా 36 వ గేటు మూసి వేయడం వలన ఎస్‌సి కాలనీ, తెనుగుపల్లి విద్యార్థులు సుమారు 3కిలోమీటర్ల దూరం నడిచి పాఠశాలకు వెళ్లాల్సివస్తుందన్నారు. రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ పరిశీలనకు వచ్చిన రైల్వే జిఎంని కలిసి కొత్తపల్లి గ్రామ యువకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలసాని క్రాంతి లేనిన్, పెరక రాజేందర్, బొబ్బిలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్‌లో రైతు నేస్తం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్ గ్రామంలో రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ విస్తీర్ణ అధికారి భాగ్యలక్ష్మి హాజరై రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీని పర్యవేక్షించారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రైతులందరూ విధిగా ఫార్మర్ రిజిస్ట్రీలో తమ ఆధార్ కార్డుల ఆధారంగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తపల్లి మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను కె.భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. షాపులలోని యూరియా, డిఏపి నిల్వలను పరిశీలించారు. ఎడిఏ కె.రణధీర్‌కుమార్, ఏవో ఎం. కృష్ణ, ఏఈవో పి.రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారాభివృద్ధిలో ముందుండాలి



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయంలో రూరల్, అర్బన్ మండలం అన్నపూర్ణ, అక్షర మండల సమాఖ్యల ఆధ్వర్యంలో మంగళవారం ఇందిర మహిళా శక్తి సంబురాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత పాల్గొనడం జరిగింది. జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం బృహత్తరమైన పథకాలను ప్రవేశ పెడుతూ మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్న సందర్భంగా ఈరోజు ఇందిరా మహిళా శక్తి సంబురాలునిర్వహించామన్నారు. సమాఖ్యల ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికపై చర్చించడం జరిగిందన్నారు. రెండు మండలాల్లో ఆయా గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు, యూనిట్ల విజయవంతంగా చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆయా మహిళా సంఘాల సభ్యులు వారి విజయాలను సభ్యులు తెలియ జేయడం జరిగిందని అన్నారు. యూనిట్లలు నిర్వహిస్తున్న సభ్యులను సన్మానించారు.సెర్ప్ ద్వారా ఇంకా మిగిలి పోయిన మహిళలను, కిషోర బాలికలను, వృద్ధ మహిళలను, దివ్యంగులను నాలుగు రకాలుగా సంఘాలు చేయాలని, ఇందుకోసం సిబ్బంది, గ్రామ సమాఖ్య సభ్యులు కృషి చేయాలనీ అన్నారు. ఇట్టి సమావేశంలో జిల్లా డి.పి.యం. విజయభారతి, మండల ఎపియం వి.గంగాధర్, సి.సి.లు పి.గంగారాం, పి.విద్యాసాగర్, జి.శ్రీనివాస్, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్స్ రాణి, సాహిత్య, రూరల్,అర్బన్‌మండల సమాఖ్యల అధ్యక్షురాళ్లు మారు. సత్తవ్వ, దేశవేని గంగభవాని, కార్యదర్శులు శ్రీలత, జమున, కోశాధికార్లులు కవిత, సుమలత, మండలంలోని గ్రామల గ్రామ సంఘం అధ్యక్షురాలు, సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వూట్కూరి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్లు ఫహాద్, గుర్రం వాసుల ఆద్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్‌లో నిర్వహించారు. ఫహాద్, వాసులు మాట్లాడుతూ నరేందర్‌రెడ్డి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయమన్నారు. ఒక ట్యూషన్ మాస్టర్‌గా ప్రారంభమైన వారి జీవితం నేడు వేలాది కుటుంబ బ్రుతకుదెరువుగా మారిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే విద్యారంగంలో కరీంనగర్‌ను గర్వపడేలా చేసిన గొప్ప వ్యక్తి నరేందర్ రెడ్డి అని అన్నారు. రాజకీయంగా తప్పకుండా వారు రాష్ట్రస్థాయిలో ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం భగవంతుడి దీవెనతో కరీంనగర్ ప్రజల సహకారంతో వచ్చి తీరుతుందన్నారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఓరుగంటి కిషోర్, జక్కుల అఖిలేష్, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, ఎల్కపల్లి సిద్దార్థ్, కరీంనగర్ మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్, ముక్కెర సతీష్, ముజఫర్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా నాయకులు మాడుగుల ప్రవీణ్, మహిళా నాయకురాళ్లు రజిత తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను గ్రామీణ బంధును జయప్రదం చేయండి..



**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.కార్మికులు,రైతులు ,వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేవు దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాకూర్ తిరుపతి,దుర్గం నూతన్ కుమార్,కార్మిక లోకానికి రైతులకు వ్యవసాయ కూలీలకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రెస్ మీట్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాముళ్ల కృష్ణా దాస్ నాయకులు చింత కుంట శంకర్ పాల్గొన్నారు.సమ్మె డిమాండ్స్ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి రైతులకు పార్లమెంట్లో గిట్టుబాటు ధరలు చట్టం తేవాలి.ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి.వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలి,ఉపాధి హామీలో కూలి రోజుకు 600 రూపాయలు చెల్లించాలి.కార్మికులకు వ్యవసాయ కూలీలకు ప్రజానీకానికి కనీస పెన్షన్ 9000 రూపాయలు చెల్లించాలి.నరేంద్ర మోడీ సర్కార్ రైతులకుఇచ్చినహామీలను అమలు చేయాలి.

## ప్రహరీ గోడ నిర్మించాలి



**ప్రజాపక్షం/కడెం:**కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ మంగళవారం స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్,అధ్యాపకులు ఖానపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు కడెంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 280 మంది విద్యార్థులు చదువుతున్న కడెం జూనియర్ కళాశాలలో 12 తరగతి గదులు,అవసరం ఉండగా 6 గదులతో సరిపెడుతున్నామన్నారు.తరగతి గదుల కొరత,ప్రహరీ గోడ లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తరగతి గదులు,ప్రహరీ గోడ నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ పడిగెల భూమన్న భూషణ్ పాండవపూర్ పిఎసిఎస్ చైర్మన్ రామడుగు శైలజ రమేష్ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పి.సతీష్ రెడ్డి,కడెం మాజీ జెడ్పిటిసి పి.శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎం.మల్లేష్ యాదవ్ మండల అధ్యక్షుడు రెంకల శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముస్కు రాజేందర్ రెడ్డి,కొండాపురం లక్ష్మ ణ్,షర్ఫుద్దీన్ పి.రాజు,కళాశాల అధ్యాపకులు రాజన్న,మామిడి స్వామి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్:** కాగజ్‌నగర్ మండలం లోని రైతు వేదికలో వ్యవసాయశాఖ ఆధ్వ్యంలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయిల్‌పామ్ , పండ్లతోటల సాగు పై హైదరాబాద్ శాస్త్ర వేత్త బిఎన్ రావు, ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ బాబు రైతులకు వివరించారు. అనంతరం జిల్లా ఉద్యాన అధికారి ఎం.ఎ నదీప్ ఉద్యాన పంటలకు ఇస్తున్న రాయితీలను, ఆయిల్‌పామ్ సాగు గురించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగులో రైతులకు సుస్థిరమైన ఆదాయం సమకూరుతుందని రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని అన్నారు. ఒకసారి పంట సాగు చేస్తే 35 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని దీనిని మ్యాట్రిక్ కంపెనీనే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఎకరాకు రూ.4,200 ప్రతీ సంవత్సరం అనగా నాలుగు సంవత్సరాల వరకు అందించడం జరుగుతుందన్నారు. అలాగే సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్‌లో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం నుండి పండ్ల తోటలు ఏర్పాటు చేసుకునే రైతులకు భారీగా రాయితీలు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు శ్రీనివాస్, సృజన, మ్యాట్రిక్స్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ గౌతం రమేష్, రైతులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి

### డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు



**ప్రజాపక్షం /నస్పూర్ :**సంస్థ అభివృద్ధి కోసం నిర్దేశిత లక్ష్యసాధనకు కంపెనీలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఉద్యోగులకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, భూసేకరణ సంబంధిత అంశాలపై అధికారులు, విభాగాల అధిపతులు, గనుల మేనేజర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బెల్లంపల్లి రీజియన్ లో ఉన్న అన్ని భూగర్భ, ఉపరితల గనులు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కావలసిన ఏర్పాట్లు, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ఓబీ ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, మందమర్రి, బెల్లంపల్లి జనరల్ మేనేజర్లు దేవేందర్, విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ ఓ టు జిఎం ఎన్ సత్యనారాయణ, వివిధ గనుల విభాగాల అధిపతులు మేనేజర్ లు పాల్గొన్నారు.

# కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవు

### ఎస్ఐ అనిల్ కుమార్



**ప్రజాపక్షం /పెంచికల్‌పేట్ :**కేజ్ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం పెంచికల్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ట్రాక్టర్ యజమానులు, ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు నడిపించడం వల్ల బిటి, సిసి రోడ్లు ధ్వంసమవుతున్నాయని, ప్రతి ట్రాక్టర్ యజమాని కేజ్ వీల్స్‌కు ఇనుప పట్టీలు అమర్చుకోవాలని, రోడ్లపై ఇనుప పట్టీలు లేని కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక ప్రతి వాహనదారుడూ సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఆటోల్లో విచ్చలవిడిగా ప్రయాణికులను ఎక్కించరాదని, పాఠశాలలకు తీసుకెళ్లే ఆటోల్లో ఎక్కువ మంది పిల్లలు కిక్కిరిసి ఉంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ట్రాక్టర్ యజమానులు,ఆటోడ్రైవర్లుపాల్గొన్నారు.

# తల్లిదండ్రుల సమావేశాలను విజయవంతం చేయాలి

### జిల్లా విద్యాధికారి రామారావు..



**ప్రజాపక్షం/కడెం:**కడం మండలంలోని లింగాపూర్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలను మంగళవారం రోజు జిల్లా విద్యాధికారి పి.రామారావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం,ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించడంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తమ పని తీరును మెరుగుపరుచుకోవాలని,బాధ్యతాయుతంగా మెలగాలని రామారావు స్పష్టం చేశారు.ప్రతి ఉపాధ్యాయుడు తమ వంతు బాధ్యతను గుర్తెరిగి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన నొక్కి చెప్పారు.ఉపాధ్యాయులందరూ అన్ని విషయాల్లో పాలుపంచుకుంటూ తమ వంతు కృషి చేయాలని కోరారు.ముఖ్యంగా,ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సమావేశాలకు 100 శాతం తల్లిదండ్రులు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఉపాధ్యాయులు తమ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడటం తమ వంతు బాధ్యతగా గుర్తెరగాలని అన్నారు.సమావేశాలు జరిగే రోజు ప్రతి ఉ పాధ్యాయుడు తప్పనిసరిగా 100శాతం హాజరులో ఉండాలని,ఎవరికీ సెలవు మంజూరు చేయవద్దని స్పష్టం చేస్తూ,తల్లిదండ్రుల సమావేశాలను విజయవంతం చేయాలని తెలియజేశారు.పి.రామారావు స్వయంగా పదవ తరగతి గదిలోకి వెళ్లి,విద్యార్థులతో పాటు కూర్చుని భౌతిక,రసాయన శాస్త్ర పాఠ్యాంశాల బోధనను పరిశీలించారు.ఉపాధ్యాయురాలు ఐఎఫ్‌పీ ప్యానల్ ద్వారా బోధించడాన్ని,విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటున్న తీరును ఆయన గమనించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం,పరిసరాలను పరిశీలించిన ఆయన, వాటిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే,విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పాలని,ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని అక్కడి ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.అంతకుముందు,ప్రాథమిక పాఠశాలను సందర్శించి,తరగతి గదులు,మధ్యాహ్న భోజనం,పరిసరాలను పరిశీలించిన తర్వాత ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు ప్రవీణ్ కుమార,నర్సయ్య,లింబాద్రి,మండల విద్యాధికారి షేక్ హుస్సేన్,పాఠవాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు: కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :**ఇవిఎంల భద్రతకు అన్ని విధాలుగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును సాధారణ నెలవారి తనిఖీలలో భాగంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇవిఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా గోదాంల వద్ద పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని, సిసి కెమెరాల పర్యవేక్షణలో 24 గంటలపాటు ఇవిఎంలను పర్యవేక్షించడం జరుగుతుందని, సిసి కెమెరాలు నిరంతరం పనిచేయేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం గోదాములోని రిజిస్టర్లు, భద్రత ప్రమాణాలను సమీక్షించారు. ఎన్నికల ఉప తహసీల్దార్ శ్యామ్ లాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపిలు తమ పరిధిలోనే చికిత్స చేయాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :**జిల్లాలో పనిచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలు తమ పరిధిలో ఉన్న రోగులకు మాత్రమే ప్రథమ చికిత్స అందించాలని జిల్లా వైద్యాధికారి సీతారాం స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో కొందరు ఆర్ఎంపి, పిఎంపిలు తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని అన్నారు. ఆర్ఎంపిలు తమ పరిధిలో ఉన్న కేసులకే ప్రథమ చికిత్స ఇవ్వాలని, ఇతరత్రా సంక్లిష్ట రోగులను వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి పంపాలని సూచించారు. చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు ఎలాంటి వైద్య సేవలు అందించకూడదని ఆయన హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి వైద్య సేవలు అందించినట్లు తెలిసిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## అంగన్వాడి టీచరుకు ఘనంగా వీడ్కోలు సత్కారం..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలోని లలిత గత 1991 నుండి విద్యార్థులకు విద్యాభ్యాసం ప్రారంభించి 34 సంవత్సరాలు గా అంగన్వాడీ విద్యార్థులకు సేవలు విద్యను అందించి గత నెలలో రిటైర్మెంట్ కావడంతో మంగళవారం రోజున అంగాన్వాడి సిబ్బంది పద్మజావాణి శిరీష,ఏఎన్ఎం గోదావరి ఆశ వర్కర్లు సవిత ,లలిత,శ్రీలత గ్రామస్తులు మాజీ సర్పంచ్ ముత్త గౌడ్,ఉప సర్పంచ్ ప్రవీణ్ సరస్వతి సిఏలు మధురాని అన్నపూర్ణ,దివ్య తదితర నాయకులు లలిత మేడంకు ఘనంగా సత్కారం చేసి వీడుకోలు తెలిపి 34 సంవత్సరాలుగా విద్యార్థులకు చేసిన సేవలను అభినందించారు.

## పర్మిషన్ లేకుండానే అడ్డగోలుగా రోడ్డెక్కుతున్నాయి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఇసుక అక్రమ రవాణా పై రెవెన్యూ పోలీస్ అధికారులు దాడులు చేసి పట్టుకుంటున్నప్పటికీ ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. ఏలాంటి పర్మిషన్ లేకుండానే సాతారం, వివి రావు పేట, గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాలను ఆనుకుని ఉన్న పెద్దవాగు నుండి పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేస్తూ అడ్డగోలుగా దంధాలు నడుపుతున్నారు. ట్రాక్టర్లలో ఇసుకను పేపర్ లోడ్ తో నింపుతూ పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లు రోడ్డు ఎక్కుతున్నాయి. ఇసుక మాఫియా చేసే కొందరు వ్యక్తులు అధికార పార్టీ నాయకులుగా చలామణి అవుతూ, తమ దందాకు అడ్డు రాకుండా అధికారులపై స్థానిక నాయకులతో ఒత్తిడి సైతం తీసుకొస్తున్నారు. అనుమతులు లేకుండా నడిచే అక్రమ ఇసుక ట్రాక్టర్లకు అధికార పార్టీ నేతలు సహకరించొద్దని మండల ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నారు. ఏమైనా అధికార పార్టీలో ఉంటే తమ దందాకు అడ్డు అడ్డు అదుపు ఉండదు అనే ధోరణిలో ఇసుక మాఫియా వ్యవహరిస్తుంది.

## రాజుర పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం..

ప్రజాపక్షం/లోకేశ్వరం:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పి.టీఎం తల్లిదండ్రుల సమావేశం మంగళవారం రోజున నిర్వహించడంతో లోకేశ్వరం మండలం వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలలలో పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు.అలాగే రాజురలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటుచేసి పిల్లల భవిష్యత్తుపై అభిప్రాయాలు,చర్చలు చేయడం జరిగింది.తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకారం చేయాలని కోరారు.అలాగే ప్రగతి ప్రదర్శన పై ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ సంతృప్తి చెందారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్త గౌడ్,ఉప సర్పంచ్ ప్రవీణ్ సరస్వతి, కలీమ్ ,రోహిత్ సిపిలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యకు మస్కాపూర్ విద్యార్థులు..

ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు 5 గురు హైదారాబాద్,కరీంనగర్,కార్పొరేట్ కళాశాలల్లో సీట్లు సాధించారు.ఈ సంవత్సరం పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు 2026 విద్యా సంవత్సరానికి గాను 5 గురు ప్రతిభతో కళాశాలల్లో సీట్లు సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు తెలిపారు.వెలువడిన ఫలితాల్లో సైతం ఇదే పాఠశాల విద్యార్థులు 9 మంది బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రతిభతో మస్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల పేరును ఉన్నతంగా నిలపడం ఆనందంగా ఉందంటూ,ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేట్ కళాశాలలకు ఎంపిక అయిన విద్యార్థులు మైస నందిని,సముద్రాల స్నిగ్ధ,మైలారపు హర్షిని,గుమ్మల చరణ్,కొట్టే హర్షవర్ధన్ లను ప్రధానోపాధ్యాయులు నరేందర్ రావు,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.మస్కాపూర్ ఉన్నత పాఠశాల నుంచి 14 మంది విద్యార్థులు ఉన్నత విద్యకు అర్హత సాధించిన సందర్భంగా వారు భవిష్యత్ తో ఉన్నత స్థాయిలకు ఎదగాలని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## మహిళా శక్తి సంబరాలు



ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం మోర్తాడ్ మండలంలో మన సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో భాగంగా నిర్వహించిన సమావేశంలో బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి, కొత్త సంఘాల ఏర్పాటు, ప్రమాద బీమా, రుణాల రికవరీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం బ్యాంకు రుణాలు తీసుకొని ఆర్థికాభివృద్ధి సాధించిన వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ప్రమీల, సీసీలు తలకల శ్రీనివాస్, మహేందర్, రాజేశ్వర్, శ్రీనివాస్, గ్రామ సంఘం అధ్యక్షులు వివోఏలు పాల్గొన్నారు.

# రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

మండల వ్యవసాయాధికారి రామకృష్ణ



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :రసాయన ఎరువుల విచ్చల విడిగా వాడకం వల్ల భూసారం తగ్గి భూమి తన నైసర్గిక స్వరూపాన్ని కోల్పోయి నిస్సారవంతంగా తయారవుతుందని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజరి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ అధిక మోతాదులో ఎరువులు వాటకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని తెలిపారు. రైతులు వేసిన పంటలే మళ్లీ వేస్తూ బాగా నష్టపోతున్నారని, పంట మార్పిడి చేయకపోవడంతో చీడపీడల వ్యాప్తి ఎక్కువై దిగుబడి తగ్గుతుందని అన్నారు. భూమి సైతం నిస్సారంగా మారుతుందన్నారు. పంటల మార్పిడి చేయడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని అన్నారు. రైతులందరూ ప్రతీ సారి ఒకే పంట సాగు చేయకుండా పంట మార్పిడి చేసుకోవాలని అన్నారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి పైన దృష్టిసారించాలని కోరారు. ఈనెల 15 వరకు పత్తి సాగు చేసుకోవచ్చని రైతులకు సూచించారు. రైతులు నానో యూరియా, నానో డిఏపి పై దృష్టి సారించాలని అన్నారు. రైతులందరూ తమ క్లస్టర్ల పరిధిలోని ఎఇఒల వద్ద రైతు గుర్తింపు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు శ్రీనివాస్, సృజన, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ట్రాఫిక్ డ్రైవ్

పెండింగ్ చలానాలు వసూలు, నూతన నెంబర్ ప్లేట్లు బిగింపు



ప్రజాపక్షం/మంచిర్యాల:మంచిర్యాలలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తున్న వాహనదారులపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మంచిర్యాల పట్టణ మార్కెట్ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రామగుండం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ డ్రైవ్ చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఈ ప్రత్యేక డ్రైవ్‌లో వాహనాలపై పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలానాలు వసూలు చేశాం. నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చాం. స్టిక్కర్లు అతికించి నెంబర్ కనిపించకుండా చేసిన వాహనాలను గుర్తించి, రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాం. అనంతరం నూతన నెంబర్ ప్లేట్లు బిగించాం అని పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు వ్యక్తులు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ఇది ప్రమాదకరమని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇకపై నెంబర్ ప్లేట్లు తొలగించినా, మద్యం సేవించి వాహనం నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఎఎస్ఐలు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పులి దాడిలో లేగదూడ మృతి

పంట పొలాల్లోకి గుంపులుగా వెళ్లాలని అటవీ శాఖ సూచన

ప్రజాపక్షం/ కాసిపేట :కాసిపేట మండలంలోని వెంకటపూర్ గ్రామంలో మంగళవారం లేగదూడపై పులి దాడి జరిగినట్టు బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి సిహెచ్. పూర్ణచందర్ తెలిపారు. వెంకటపూర్ గ్రామానికి చెందిన రైతు బుద్దే రాజలింగు ఇచ్చిన సమాచారంతో మంగళవారం అటవీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన జరిపారు. ముత్యంపల్లి సెక్షన్ పరిధిలో మల్కేపల్లి, వెంకటపూర్ ఎం.బీట్ల సరిహద్దుల్లో ఈ దాడి జరిగినట్టు గుర్తించారు. ఈ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్టు నిర్ధారణ కావడంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. కుంట వద్ద పెద్దపులి అడుగుల ముద్రలు కనిపించాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వెంకటపూర్, లక్ష్మీ పూర్, మల్కాపల్లి, పెద్దగూడ, సోనాపూర్ గ్రామాల ప్రజలు పంట పొలాల్లోకి గుంపులుగా వెళ్లాలని సూచించారు. పశువుల కాపరులు అడవిలోకి వెళ్లకుండా, బయట మేపుకోవాలని, ఎవరైనా పెద్దపులి అనుమానిత ఆనవాళ్లను గమనించినపక్షంలో ముత్యంపల్లి డిప్యూటీ ఆఫీసర్ లేదా బీట్ ఆఫీసర్‌కు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. సమీప గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. బాధిత రైతుకు నష్టపరిహారం అందించేందుకు సంబంధిత అధికారులకు వివరాలు పంపినట్టు సిహెచ్. పూర్ణచందర్ వెల్లడించారు.

# జిఓ నెంబర్ 49 రద్దు చేయాలి



ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :టైగర్ కారిడార్ పేరుతో ఆదివాసీ హక్కులు హరిస్తున్న ప్రభుత్వం జిఓ నెంబర్ 49ను వెంటనే రద్దు చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో గొండ్వాన ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ కోయ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిడం అశోక్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ సభల తీర్మానాలు లేకుండానే టైగర్ కారిడార్ అమలు చేసే ప్రయత్నాలు చేస్తున్నాయని, ఇది రాజ్యాంగ విరుద్ధం. ఆదివాసులకు రాజ్యాంగ పరంగా కలిగిన 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్, భూ బదలాయింపు చట్టం, షెడ్యూల్డ్ ట్రైబ్స్ రైట్స్ యాక్ట్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ డివిజన్‌లో 65 కంపార్ట్మెంట్లు, కాగజ్‌నగర్ డివిజన్‌లో 48 కంపార్ట్మెంట్లను టైగర్ కారిడార్ పరిధిలో చేర్చే యత్నాలను వెంటనే నిలిపివేయాలని అన్నారు. మారుమూల గ్రామాలకు ఎరువుల కొరత లేకుండా యూరియా, డిఏపి వంటి ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పులుల బెదిరింపుల నుంచి ఆదివాసీలు, గిరిజనులు, గ్రామస్తులను రక్షించే బాధ్యతను అటవీ శాఖ అధికారులు పట్టు పట్టాలని సూచించారు. మావా నాటే మావా రాజ్ అనే నినాదంతో కొమురం భీం ఉద్యమ స్ఫూర్తిని ఆవిష్కరిస్తూ పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అలంశకరం రాజు, గోండు సేవా సమితి మండల అధ్యక్షులు మడవి మల్లేష్, మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గడ్డిమందు పట్టివేత

ప్రజాపక్షం/ వాంకిడి :వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గడ్డి మందును అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని సోమవారం రాత్రి 9 పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ వెల్లడించిన వివరాల ప్రకారం వాంకిడి స్టేషన్ శివారులో ఏఎస్ఐ పోశెట్టి పోలీస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు అనుమానాస్పదంగా వెళ్తున్న బైక్‌ను ఆపి తనిఖీ చేయగా మంచిర్యాల జిల్లా భీమిని మండలానికి చెందిన ఇందురి అశోక్, ఇందురి చంద్రశేఖర్ అనే ఇద్దరి వద్ద ప్రభుత్వం నిషేధించిన 40 లీటర్ల గడ్డి మందు లభ్యమైందని తెలిపారు. గడ్డిమందును స్వాధీనం చేసుకుని, వాంకిడి వ్యవసాయ విభాగం అధికారి అరుణ్ ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## డైరెక్టర్ గౌతమ్ పోట్రుకు గుర్తింపు సంఘం ఘన సన్మానం

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రును గుర్తింపు సంఘం నేతలు మంగళవారం సన్మానించారు. నూతన పదవిలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఏరియాకు వచ్చిన గౌతమ్ పోట్రును ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఏరియా బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను డైరెక్టర్ గౌతమ్ పోట్రు దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి సుధాకర్, బెల్లంపల్లి రీజియన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, జీఎం ఆఫీస్ పిట్ కార్యదర్శి సందీప్, నాయకుడు సత్తయ్య పాల్గొన్నారు.

## 14నుంచి ఆర్టిజన్‌ల నిరవధిక సమ్మె

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు కన్వర్షన్ హక్కు కోసం ఈ నెల 14న ఉదయం 6 గంటల నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిఏవిసి జెఏసి) పిలుపు మేరకు కుమ్రం భీం జిల్లా ఆర్టిజన్‌లు సమ్మెకు సిద్ధమయ్యారు. మంగళవారం ఆసిఫాబాద్‌లోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం వద్ద సమ్మెకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జెఏసి జిల్లా చైర్మన్ ఆత్రం మారుతి మాట్లాడుతూ, ఒకే సంస్థలో ఒకే రకమైన నియమాలతో పనిచేస్తున్న అర్హులైన ఆర్టిజన్‌లను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలని, ఉద్యోగ భద్రత, ఆత్మగౌరవం, సంస్థ రక్షణ కోసం ఈ సమ్మె చేస్తున్నామని, శాశ్వత ఉద్యోగులు, ఇతర యూనియన్లు, సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఏసి జిల్లా నాయకులు ఏకంబరం, బుజ్జిబాబు, అశోక్, సలీమ్ పాషా, శ్రీనివాస్ బి, శ్రీకాంత్, పి. శ్రీనివాస్, చంద్రయ్య, మాడవి మారుతి, సత్యం, మోహన్, గనరం శీను, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

దొరికిన 2,48,000 నగదును పోలీసులకు అప్పగింత..



ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి తన నిజాయితీతో అందరికీ ఆదర్శంగా నిలిచారు.బస్టాండ్ నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో,జిల్లా కోర్టు వద్ద ఒక వ్యక్తి తన హోండా షైన్ బైక్‌పై ప్రయాణిస్తూ అనుకోకుండా రెండు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయల నగదును కింద పడేసుకున్నారు.ఈ విషయాన్ని గమనించిన విజయ్ కుమార్ వెంటనే ఆ వాహనదారుడిని పలుమార్లు పిలిచినా,ఆయన పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయారు.దీంతో విజయ్ కుమార్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈ విషయాన్ని ఇంటెలిజెన్స్ ఎస్ఐ సాయన్ రావుకు తెలియజేసి,దొరికిన నగదును అప్పగించారు.విజయ్ కుమార్ నిజాయితీని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హర్షిస్తూ,ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు సమాజానికి ఆదర్శం సమాజంలో ప్రతి ఒక్కరూ అన్ని విషయాల్లోనూ బాధ్యతగా ప్రవర్తించాలి.ఇలాంటి వారి వల్లే మంచి విలువలు చిరస్థాయిగా నిలిచిపోతాయి అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెవైయం నాయకులు



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి:** కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీజేవైయం నాయకులు రూరల్ నియోజకవర్గం ధర్పల్లి మండల బీజేవైయం సీనియర్ యువనాయకులు సనుగుల వినయ్‌చారి, ఎజ్జ శ్రీకాంత్, నిమ్మల వినయ్‌గౌడ్‌లు రూరల్ ఎమ్మెల్యే డాక్టర ఆర్.భూపతిరెడ్డి సంక్షేమంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరడం జరిగింది. యువ నాయకులకు ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ ఆహ్వానిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ధర్పల్లి మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్ రాజ్, చెలిమెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి

**ప్రజాపక్షం/బోధన్:** ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేవారు ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి లబ్ధిదారులకు సూచించారు. బోధన్ పట్టణంలోని పాండుఫారంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణంలో అవసరమైన తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, బోధన్ మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ తదితరులున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**ప్రజాపక్షం/మాక్లూర్:** భారత కార్మిక సంఘాల సమాఖ్య, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం జరుగుతున్న దేశవ్యాప్త, సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం 26 వేలు ఇవ్వాలని, కేంద్ర, రాష్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మికులను వెట్టిచాకిరి చేయించుకుంటూ 8 గంటల పని దినాన్ని 12 గంటలకు చేయించుకుంటున్నారని, కేంద్ర ప్రభుత్వం కార్మికులను శ్రమ దోపిడీ గురి చేస్తున్నార్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే కార్మికులకు 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హాస్పిటల్‌లో స్కూల్ వార్డెన్లకు కనీస వేతనం ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీసం డిఎ కూడా పెంచకుండా వెట్టిచాకిరి చేయించుకున్నారని వెంటనే మున్సిపల్ కార్మికులకు డిఎ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆధార్ కార్డ్ కోసం అవస్థలు..రోజుల తరబడి నిరీక్షణ..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో ఆధార్ సెంటర్ లో అవుట్ ఆఫ్ సర్వీస్ అంటూ బోర్డ్ లు దర్శనమిస్తున్నాయి.కంప్యూటర్ పనిచేయడం లేదని నిర్వాహకులు తెలుపుతున్నారు.రోజుకి 40 అప్లికేషన్ మాత్రమే తీసుకోవడం జరుగుతుందని అంతకుమించి నిర్వాహకులు అంటున్నారు.పేరుకు నియోజకవర్గ కేంద్రమైన పట్టణం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ లో ఉన్నటువంటి ఒకే ఒక ఆధార్ సెంటర్‌లో కంప్యూటర్లు సర్వర్ ప్రాబ్లంతో పని చేయడం లేదని ఆధార్ అప్డేట్,నూతన ఆధార్ కార్డు కోసం వచ్చిన వినియోగదారులకు,నిర్వాకులు తెలుపుతున్నారు.ఆధార్ సెంటర్లో ఫింగర్ ప్రింట్,ఫోటో ఆధార్,మొబైల్ నెంబర్, అప్డేట్లు మాత్రమే అవుతున్నాయని నూతన ఆధార్ కార్డులకు సమయం ఎక్కువ అవుతుందని,నూతన ఆధార్ కార్డు కోసం అప్లై చేసుకునే వినియోగదారులకు వారం నుంచి పదిహేను రోజుల సమయం పడుతుందని,ఇక్కడ ఇబ్బందిగా ఉంటే ఎక్కడికైనా చేయించుకోవలనీ వినియోగదారులకు సెంటర్ నిర్వాహకులు తెలుపుతున్నారు.వినియోగదారులు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వస్తున్నామని చాలా కష్టంగా ఉంటుందని ఇంత పెద్ద మండలంలో ఒకే ఒక ఆధార్ సెంటర్ ఉండడం చాలా ఇబ్బందులకు గురిచేస్తుందని,ఆధార్ అప్డేట్,నూతన ఆధార్,మొబైల్ లింక్ వంటి వాటి కోసం సెంటర్‌లో ఆధార్ అప్లికేషన్ ఇచ్చి రోజులకు తరబడి చూస్తున్నామని,స్కూల్ పిల్లలకి క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ అవసరంకి,పంట భూముల పట్టా పాస్ పుస్తకాలకు,మొబైల్ నెంబర్ కి,బ్యాక్ అకౌంట్ కి,రేషన్ కార్డ్‌లకు ,ఇలా అన్నింటికీ ఆధార్ కార్డు అనుసంధానం అవ్వడం వల్ల ఆధార్ సెంటర్ నిరీక్షిస్తున్నామని వినియోగదారులు వాపోతున్నారు.ఇకనైనా అధికారులు మండలంలో గతంలో నిర్వహించిన పోస్ట్ ఆఫీస్,ఎమ్మార్వో ఆఫీస్,గ్రామీణ బ్యాంక్‌లలోనీ ఆధార్ సెంటర్ లని పునప్రారంభించాలని అంటున్నారు.బిఎస్ఎన్ఎల్ ఆఫీస్లో ఉన్న ఒకే ఒక ఆధార్ సెంటర్లో సర్వర్ బిజీ ప్రాబ్లం వల్ల గంటల తరబడి నిరీక్షిస్తున్నామని,ఈ రోజు కాకపోతే మళ్లీ రావాలని అంటున్నారని ఆధార్ కార్డు కోసం ఇలా రోజుల తరబడి ఆధార్ సెంటర్ అదే పడిగాపులు కలిసి వస్తుందని వినియోదారులు వాపోతున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి సర్వర్ ప్రాబ్లం లేకుండా చూడాలని అదే విధంగా గతంలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్లని ఓపెన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## కడెం కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ..

**ప్రజాపక్షం/కడెం:** మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటా డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ అధ్యక్షుడిగా ప్రిన్సిపాల్ పి.సుదర్శన్,ఉపాధ్యాక్షుడిగా స్టూడెంట్ కౌన్సిలర్స్ ప్రసాద్‌కుమార్,సరిత సభ్యులుగా స్థానిక ఎస్సై సాయికిరణ్,అధ్యాపకులు విద్యార్థులతో ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు పి.సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణా ఆదిత్య ఆదేశానుసారం ప్రతి కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని దానిలో భాగంగానే కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు.స్టూడెంట్ కౌన్సిలర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కళాశాల నుండి ఒక స్టూడెంట్ కౌన్సిలర్‌ను ఎంపిక చేసి తమకు హైదరాబాదులోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చారని ఈ శిక్షణలో మాదకద్రవ్యాల వలన యువత పెడదారి పడుతున్నారని సరదాగా మొదలైన ఈ వ్యసనం డ్రగ్స్ కు బానిసలుగా తయారు చేస్తుందని ఈ వ్యసనం బారిన పడిన వాళ్ళు తీవ్రమైన ఒత్తిడి నిరాశ,ఒంటరితనం,ఆందోళన లాంటి తీవ్రమైన మానసిక వ్యాధులకు గురవుతారని వాటి నుండి విద్యార్థులను రక్షించడానికి కళాశాలలో ఈ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుదర్శన్ తో పాటు స్టూడెంట్ కౌన్సిలర్ ప్రాసాద్,సరిత కడెం ఎస్సై సాయికిరణ్ అధ్యాపకులు రాజన్న,స్వామి,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** కార్మికులు,రైతులు,కూలీల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం చేయాలని విజ్ఞప్తి జూలై 9న దేశవ్యాప్తంగా కార్మికులు నిర్వహించనున్న సమ్మెకు వామపక్ష విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ,కార్మికులకు అండగా నిలబడి ఈ సమ్మెకు ప్రజలందరూ మద్దతు తెలపాలని నిర్మల్‌లోని భగత్‌సింగ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు మారుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు.ఇదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం సైతం జీవో విడుదల చేసి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులను కాలరాస్తోందని,ఆర్ఎస్ఎస్ నాయకులు రాజ్యాంగం నుండి లౌకిక, సెక్యులర్ పదాలను తొలగించాలని బహిరంగంగా మాట్లాడుతూన్నారని గుర్తు చేశారు.

**వామపక్ష విద్యార్థి సంఘాల ప్రధాన డిమాండ్లు..**

వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలి,

ఉపాధి హామీ కూలీలకు రోజుకు కనీసం రూ.600 వేతనం చెల్లించాలి,

కార్మికులకు నెలకు రూ.26000 వేతనం చెల్లించాలి.

రైతులకు గిట్టుబాటు ధరల చట్టాన్ని పార్లమెంటులో చేయాలి,

**ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

ఈ సమ్మెను జయప్రదం చేయడానికి జూలై 9న రైతులు, వ్యవసాయ కూలీలు,కార్మికులు,ప్రజలు ఐక్యంగా పాల్గొనాలని,సమ్మెకు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పి.డి. ఎస్.యు జిల్లా అధ్యక్షుడు సింగరి,వెంకటేష్,ఏఐఎస్ఎఫ్ జి ల్లాకన్వీనర్ కైలాస్,పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి వాగ్మారే మహేందర్,కిరణ్,నరేష్,తదితరులున్నారు.

## సంరక్షణ చట్టంపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని జానకంపేట్ జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం ఎడపల్లి మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంరక్షణ, పోషణ, ప్రభుత్వ చట్టం 2007, తదితర విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో అధ్యక్షులు పోల మల్కారెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా, వక్తలుగా మురహరి బోధన్ డివిజన్ అధ్యక్షులు విఠల్ రావు, వై. శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి పి.రాజలింగం పాల్గొని విద్యార్థులకు కీలక విషయాలను వివరించారు. పెద్దల పట్ల చూపాల్సిన గౌరవం, వారికి ఎదరయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు.

విద్యార్థులు తమ తల్లిదండ్రులు,కుటుంబంలోని వృద్ధులను ఎలా చూసుకోవాలి. వా రికి ఎలాంటి సహాయ సహకారాలు అందించాలనే అంశాలను వక్తలు సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జోన్స్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :** దిలవార్‌పూర్ మండలం మాయాపూర్ గ్రామంలో సిఆర్‌ఆర్ నిధులు రూ.30 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ అండగా ఉన్న మాయాపూర్ గ్రామాభివృద్ధికి పాటు పడుతానని అన్నారు.గ్రామంలో అర్హులైన ఇళ్లు లేని పేదలకు,ఇండ్ల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్,మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్,తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణరెడ్డి,మాజీ ఎంపీటీసీ సత్యం చంద్రకాంత్,మాజీ సర్పంచ్ అచ్చుత్ రావు మండల అధ్యక్షుడు నర్సారెడ్డి,మాజీ సర్పంచ్ వీరేష్,విక్రమ్,మధుకర్ నాయకులు మల్లేష్,జమాల్,నర్సారెడ్డి,వెంకట్‌రెడ్డి ముత్యం,చందు గౌడ్,సాయన్న,రాంరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,అరవింద్,టికాజీ,శివాజీ,తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/మామడ:** మామడ మండలం ఆరేపల్లి గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు.

**కళ్యాణ లక్ష్మి ,చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

మామడ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్,మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్,నాయకులు బాపు రెడ్డి, రాజారెడ్డి,మండల అధ్యక్షుడు,రంజిత్,నాయకులు గోవర్ధన్ రెడ్డి, నవీన్,చిన్నారెడ్డి,లింగారెడ్డి,రమణ,మల్లయ్య,గంగాధర్,అశ్విన్ రెడ్డి, రాజు,మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో పారంభమైన గురు పౌర్ణమి వేడుకలు..

**ప్రజాపక్షం/బాసర :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో గురు పౌర్ణమి ఉత్సవాలు మంగళవారం వైభవంగా మొదలయ్యాయి.తెల్లవారుజామున అమ్మవారి ఆలయంలో,అలాగే శ్రీ వేద వ్యాసుల ఆలయంలో వేద వ్యాస మహర్షికి అర్చకులు,వేద పండితులు ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.ఉదయం 9 గంటలకు అమ్మవారి ఆలయం నుండి శ్రీ వేద వ్యాస ఆలయం వరకు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి,వ్యాస ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారితో పాటు ఇతర అర్చకులు,వేద పండితులు శాంతి మంత్ర పఠనం,ఉత్సవ సంకల్పం,గణపతి పూజ,పుణ్యాహవచనం,ఋత్విగ్వరణము,అగ్నిస్థాపన చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు.ఆ తర్వాత వేద పండితులు వేద పారాయణం చేశారు.సాయంత్రం స్థాపితా దేవత పూజ,నీరాజనం,మంత్ర పుష్పాలు నిర్వహించి,భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి,ఆలయ వంశపారంపర్య సభ్యుడు శరత్ పాఠక్,ఆలయ సిబ్బంది,అర్చకులు,వేదపండితులు,భక్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..




**ప్రజాపక్షం/సోన్:** సోన్ మండల కంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేవ్వర్ రెడ్డి పంపిణి చేశారు.కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్,మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్,సరికెల గం గన్న,మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి,నాయకులు మ ండల గ్రామాలబీజేపీనాయకులుకార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

# నూతన గ్రామ విడిసి అధ్యక్షుడిగా బద్రి ఎన్నిక

## గ్రామాభివృద్ధిలో బద్రి మార్క్

**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** బడాభీమ్‌గల్ గ్రామ నూతన అధ్యక్షుడిగా మోర్తాడ్ బద్రి ఏక గ్రీవంగా ఎన్నిక య్యారు. ఉపాధ్య క్షులుగా వెన్ను ప్రకాష్‌ను ఎన్నుకున్నారు. మోర్తాడ్ బద్రి గ్రామ కమిటీలో ఏక గ్రీవంగా 5వ సారి ఎన్నికవ్వటం జరిగింది. గ్రామాభివృద్ధికి తన తోడ్పాటు ఏళ్ల వేళలా ఉంటుందని గ్రామప్రజలు పడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ కమిటీ సభ్యులుగా కిషన్, సాయి, బాబా, రాజ్‌కుమార్, అశోక్, సునీల్, గణేష్, వేణు, అనిల్, కిరణ మురళి, హన్మాండ్లు ఉన్నారు.



# మండల ప్రత్యేక అధికారిగా డిఐఇఓకు అదనపు బాధ్యతలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్‌ను ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రవి కుమార్ మంగళవారం ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు రవి కుమార్‌ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు బాధ్యతలు చేపట్టిన రవి కుమార్ మాట్లాడుతూ.. ఎడపల్లి మండల అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేస్తానని, అధికారులందరికి సహకారంతో సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు. రవి కుమార్ నియామకం మండలంలో ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణకు, పరిపాలన సౌలభ్యానికి తోడ్పడుతుందని పలువురు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గాలప్ప, ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, ఉపాధి హామీ ఏపీఎం శ్రీవాణి, పీఆర్టీయు ఎడపల్లి, రెంజల్ మండల అధ్యక్షులు సాయరెడ్డి, సోమలింగం గౌడ్, పీఆర్టీయు నాయకులు, టిఏ లు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి విధులు ఎంత ముఖ్యమో ఆరోగ్యమూ అంతే

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**పోలీసు సిబ్బందికి విధులు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఎల్లప్పుడు విధి నిర్వహణలో ఉండడం వల్ల తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని పోలీసు కమిషనర్ పి. సాయిచైతన్య అన్నారు. మంగళవారం పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని మల్లారెడ్డి, నారాయణ హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్తితులలో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని, అట్టి వ్యాదుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదన్నారు. మెగా వైద్య శిబిరాన్ని పోలీసు సిబ్బంది సద్వినియోగపరుచుకోవాలన్నారు. మెగా వైద్య శిబిరం ద్వారాఅత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో గలవని, ప్రత్యేకంగా ఆర్‌బిఎస్ కంటి పరీక్ష, ఇసిజి 2డి ఈకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి, షుగర్ మొదలగు వైద్య పరీక్షల ద్వారా ఈ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. క్యాంపు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరక నిర్వహిస్తారని దీన్ని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో గల సిబ్బంది, పోలీసుకార్యాలయ సిబ్బంది, పోలీసు హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, హోంగార్డులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు పోలీసు కమిషనర్ (ఎఆర్) రాంచందర్‌రావు, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసిపిలు , వెంకటేశ్వర్‌రెడ్డి, రిజర్వు ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ (అడ్మిన్), శేఖర్ భాబు (ఎంటిఓ), తిరుపతి (వెల్ఫేర్), సతీష్ (హోంగార్డులు), పోలీసు యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళ, వైద్యులు సుదాకర్‌రావు, చంద్రమోహన్, వంశీ, ఆఫ్రిన్, నిఖిత, షాహాభాజ్ హైమద్, జిల్లా పోలీసు అసోసియేషన్ అద్యక్షులు షకీల్ పాషా పాల్గొన్నారు.


# ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో మండల మహిళా సమాఖ్య

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించిన ఇందిర మహిళ శక్తి సంబరాల కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, వీవోఏలు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా సాధించిన ప్రగతిని సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏపీఎం గంగారాం మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.49కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించగా, ఈ నెల జూలై వరకు రూ. 12కోట్లు అందించినట్లు తెలిపారు. రుణ సహాయం పొంది మరణించిన ఆరుగురి కుటుంబాలకు లోన్ ఇన్సురెన్స్ కింద రూ. 4.75లక్షలు అందించామని చెప్పారు. మండలంలోని జానకంపేట్ లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. చిరు వ్యాపారులు చేసుకునే చిన్న సంఘాల సభ్యులకు ఎంటర్ ప్రైజేస్ కార్యక్రమం కింద 47మందికి ఆర్థిక సహాయం అందించినట్లు గంగారాం వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 65మంది కి రూ. 1,11,30,000ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునే వారికి 35శాతం సబ్సిడీని అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వృద్దులు, దివ్యాంగులు, కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు ఏపీఎం గంగారాం తెలిపారు. వడ్డీ లేని రుణాలు రెండు, మూడు రోజుల్లో విడుదల కాబోతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఏపీఎం కె.గంగారాం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ,వివిధ గ్రామాల్లోని అధ్యక్షురాళ్లు, వీవోఏలు పాల్గొన్నారు.

# భర్త మోసం చేశాడంటూ ఇంటి ఎదుట భార్య నిరసన

**ప్రజాపక్షం/చెన్నూరు :**న్యాయం కోసం భర్త ఇంటి ఎదుట మహిళా సంఘంతో కలిసి ఓ యువతి చేసిన నిరసన చెన్నూరు పట్టణంలో ఉద్రిక్తత కలిగించింది. మాయమాటలతో మోసం చేశాడు, నన్ను పెళ్లి చేసుకున్నాక మొహం చాటేశాడు అంటూ బాధితురాలు సౌమ్య గోడు వెళ్ళబోసుకుంది. ఈ నిరసన మంగళవారం చెన్నూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. సౌమ్య చెబుతున్న వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన కుడికాల మధు అనే వ్యక్తి బట్టల షాపు నిర్వహిస్తున్నాడు. బట్టలు కొనడానికి వెళ్లిన సమయంలో తనను మాయ మాటలతో లొంగదీసుకుని, నాలుగేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాడని సౌమ్య తెలిపింది. అప్పటికే మధుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నా... తన భార్యకు విడాకులు ఇస్తానని నమ్మబలికి, తనతో కాపురం చేశాడని ఆరోపించింది. కానీ ఇప్పటికీ తన మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా, తాను చేసిన పెళ్లి ప్రమాణాన్ని నెరవేర్చకుండా మొహం చాటేస్తున్నాడని ఆమె వేదన వ్యక్తం చేసింది. తల్లిదండ్రులు లేని తనను మధుతో పెళ్లి చేసుకున్న కారణంగా బంధువులు కూడా చుట్టుపక్కల ఇంటికి రానివ్వడం లేదని, ఇక తనకు మరో దారి లేక నేరుగా భర్త ఇంటి ఎదుటే నిరసనకు దిగినట్లు సౌమ్య తెలిపింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని, బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆమె నిరసన విరమించింది. ఈ ఘటనపై స్థానిక మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బట్టల షాపు యజమాని మహిళలతో ఈ రీతిగా మోసపూరితంగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# సమీకృత కలెక్టరేట్‌లో ప్రతిరోజూ ప్రజావాణి



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :**జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిరోజూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లోని జి 3 రూమ్‌లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంతవరకు ప్రతి సోమవారం మాత్రమే నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజూ నిర్వహించనున్నామని, నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చు అని, సంబంధిత అధికారుల సమన్వయంతో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని,. ప్రతి దరఖాస్తుకు రసీదు జారీ చేస్తామని, ఈ సెల్‌లో ప్రత్యేక సిబ్బందిని నియమించి ఫిర్యాదులు స్వీకరిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వర్ష ప్రభావానికి సిద్ధంగా జిల్లా యంత్రాంగం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం : కలెక్టర్**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రజల సురక్షితానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ప్రకటించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని, పరిస్థితులను ప్రజలకు ముందుగానే తెలియజేసి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ఎలాంటి సహాయం కోసం 8500844365 నంబరుకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ హెల్ప్‌లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉన్నారని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నేడు మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల పర్యటన

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**బాల్కొండ నియోజక వర్గంలోని పలు మండలాలో బుధవారం నాడు మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పర్యటించనున్నారు.ఈ సందర్భంగా ఆయన ఉదయం బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర లో 20లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని,ముప్కాల్‌లో 20లక్షలలతో నిర్మించిన పల్లె ధవఖానా నూతన భవనాన్ని ప్రారంభిస్తారు.అనంతరం మెండోరా మండలం సోన్‌పేట్‌లో 20లక్షలతోపల్లె ధవఖానాను,నేహ్రునగర్‌లో 20లక్షలతో గ్రామపంచాయతీ భవనాన్ని, మొర్తాడ్ మండలం పాలెంలో 20లక్షలతో పల్లె దవాఖాను,భీమ్‌గల్ మండలం పెద్దమ్మకాడి తాండాలో 20లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ఎడపల్లిలో పోలీసుల చర్యలు




**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలో ఇటీవల జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో పలువురు మృతి చెందగా, మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనల పట్ల స్పందించిన పోలీస్ శాఖ, ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టింది. తాజాగా సోమవారం ఎడపల్లి మండలంలోని ధూపల్లి గేటు వద్ద బోధన్‌నిజామాబాద్ ప్రధాన రహదారిపై కారు, టీవీఎస్ మోపేడ్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ఒక మహిళ తీవ్ర గాయాలపాలైంది. ఈ సంఘటనతో అప్రమత్తమైన అధికారులు, రోడ్డు భద్రతను పటిష్టం చేయాలని నిర్ణయించారు. బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, రూరల్ సిఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్ఐ రమ ఆధ్వర్యంలో బోధన్‌నిజామాబాద్ రహదారిలోని ఎడపల్లి పోలీస్ స్టేషన్ ముందు, అలాగే ధూపల్లి గేటు వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బారికేడ్ల ఏర్పాటు ద్వారా వాహనాల వేగాన్ని నియంత్రించి, ప్రమాదాలను నివారించవచ్చని, వాహనదారులు కూడా నిబంధనలు పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**వివిద కారణాలతో ఆసుపత్రిపాలైన పలువురు నిరుపేద కుటుంభాలకు మంగళవారం నాడు సిఎంఆర్‌ఎఫ్ చెక్లును బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చోరవతో ఆసుపత్రిలో చికిత్స పోందిన ఐదుగురికి చెక్కులను మంజూరు చేయించారని తెలిపారు.లబ్ధిదారలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాగర్,బిఆర్‌ఎస నాయకులు రాజేష్,షాహిద్,రాజారాం గౌడ్,పోశేట్టి తదితరులు పాల్గోన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు ప్రారంభం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళ శక్తి సంబరాలు మంగళవారం నాడు భీమ్‌గల్ మండల సమైక్య కార్యలయంలో ప్రిరంభమయ్యాయి. మహిళ శక్తి సంబరాలను ఎంపిడివో గంగుల సంతోష కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహిళలను ఆర్థికంగా ఎదిగెల బ్యాంకు నుండి వడ్డీలెని రుణాలను అందజేయడంతోపాలు.శ్రీనిధి,ఉచిత బస్ ప్రయాణం,మహిళ సంఘాల సభ్యులందరికి ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఎం రవీంధర్,సినియర్ సిసిలు శ్రీనివాస్,నరేష్,గంగసాయెలు,భాస్కర్,రఘుపతి,సుమలత 37 గ్రామసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.